# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 19 జూన్ , 2025 | పేజీలు : 06


## డబుల్ బెడ్రుమ్ ఇండ్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మున్సిపాలిటీ పరిధి లోని బసవలింగేశ్వర కాలనీలోని గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బుధవారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ప్రస్తుతం ఎలా ఉన్నాయి. అని స్థానిక అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో నిర్మాణ నాణ్యతలను నివాసానికి యోగ్యత ఉన్నదా లేదా అదనపు మరమ్మతులు చేపట్టాలా అనే విషయాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా పంపిణీకి నోచుకుని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇళ్ల సంఖ్య వివరాలను ఆరా తీశారు. చుట్టుపక్కల పరిసరాలను మౌలిక వసతులను కాలనీలో నివాసముంటున్న స్థానికులతో మాట్లాడారు.ఆర్డీవో శేఖర్ రెడ్డి ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఎండిఓ భాస్కర్ సివిల్ ఇంజనీర్స్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి ఇతర అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# భూ నిర్వాసితులను ఆదుకుంటాం

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ పట్టణం లోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు, పెండ్లిపాకుల ఓపెన్ కెనాల్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను లబ్దిదారులకు అధికారులతో కలిసి పంపిణి చేసిన ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామానికి చెందిన రైతులు ఏకేబిఆర్ ప్రాజెక్టు కింద భూములు కొల్పొయిన 12 మందికి గాను 68లక్షల విలువగల నష్టపరిహారం చెక్కులు పంపిణి చేయడం జరిగిందని, పిఏపల్లి మండలంలోని బాలాజీనగర్ గ్రామానికి చెందిన రైతులు ఏఎంఆర్ ఎస్ఎల్బిసి కెనాల్ ద్వారా భూములు కొల్పోయిన 45 మందికి గాను 11.6 కోట్ల నష్టపరిహారం చెక్కులను పంపిణి చేశారు. చిలకమర్రి, బాలాజీనగర్ గ్రామాలకు చెందిన 57 కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయని పరిహారాన్ని అందజేయడం సంతోషంగా ఉందని మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ఖాన్, ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్రెడ్డి, ఆర్డీవో రమణారెడ్డి, ఈఈ డివిజన్5 నెహ్రునాయక్, ఏకేబిఆర్ డివిజన్4 డిఈ నాగయ్య, రమేష్, ఏఈలు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుభంద సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, నీటి సరఫరా పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకోని పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలను, నీటి సరఫరా పనుల్లో వేగం పెంచి నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరధ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అమృత్ పథకం ద్వారా పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. పట్టణంలోని కాల్వల్లో పేరుకుపోతున్న చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగం, నాణ్యత ఉండాలన్నారు. అవసరమైతే మానిటరింగ్ మెకానిజాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



## రామకృష్ణను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ప్రశాంత్ నర్సింగ్ హోమ్లో చికిత్స పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్వో దుడుక రామకృష్ణను బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చిదిరాల ఉపేందర్తో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కర్ల మల్లేష్ యాదవ్, సుడుగు జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సర్కార్ బడి.. చదువులమ్మ ఒడి

### డిఇఒ సత్యనారాయణ




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : ప్రభుత్వ బడి చదువులమ్మ ఒడి లాంటిదని, చిన్నతనం నుంచి విద్యతో పాటు క్రమశిక్షణ, సేవా భావం, పరోపకార గుణం పెంపొందించేలా విద్యార్థులను తీర్చి దిద్దుతారని జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ తెలిపారు. రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణ పురం లోని జెడ్పి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 340 మంది విద్యార్థులకు రూ.3.50 లక్షలు విలువైన స్టూడెంట్ కిట్స్ ను రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తో కలిసి ఆయన బుధవారం పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థి భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, ఉత్తమ విద్యార్థులు దేశానికి ఉపయోగపడతారని అన్నారు. ఒకనాటి నవోదయ విద్యార్థి తుపాకుల రవి ట్రస్టును ఏర్పాటు చేసి నేడు వేల మంది అనాధ, నిరుపేద, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులు, బూట్లు, ఆట వస్తువులు, లంచ్ బాక్సులు, పలు రకాల వస్తువులను అందించడం గొప్ప విషయమని అభినందించారు. విద్యాభివృద్ధికి రిలయబుల్ ట్రస్టు మరింత సహకారం అందించాలని కోరారు. దాత రిలయబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని ఆయన శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

**చదువుతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతాం: రవి**

సాధారణ కుటుంబానికి చెందిన నేను ప్రభుత్వ జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుకున్నానని రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవి తెలిపారు. తన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తనను ఉన్నత స్థానంలో చూడాలనే కోరికతో చదివించారని, వారి కలలను నిజం చేయాలని పట్టుదలతో తాను చదువుకున్నానని వివరించారు. అబ్దుల్ కలాం, మహాత్మా గాంధీ స్ఫూర్తితో విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు పట్టుదలతో విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దాంట్లో కొంత అవసరమైన వారికి సహాయం చేయాలని కోరారు. ఎన్ని కోట్ల సంపద ఉన్న చనిపోయినప్పుడు వెంట రాదని, తాను చేసిన మంచి పనులే ప్రజల మనసులో ఉంటాయని చెప్పారు. తాను, తన మిత్రులు సంపాదించిన డబ్బులో కొంత రిలయబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. ప్రమోద్ కుమార్, మండల విద్యాధికారి గోలి శ్రీనివాస్, సాహితీవేత్త బడుగు శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉష, ఉదయ, శివరంజని, సామాజిక కార్యకర్తలు ఆముదాల పరమేష్, పర్ని శివారెడ్డి, సుక్క సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను బలపరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారినికి కృషిచేస్తానని సిపిఐ పార్టీ తుర్కపల్లి గుంటిపల్లి సత్తయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జెఎం ఫంక్షన్ హాల్‌లో జరిగిన సిపిఐ పార్టీ 18వ మహాసభ సభలో తనను మండల పార్టీ సహాయ సెక్రెటరీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ బాధ్యతలు నిర్వహిస్తూ, పేదల పక్షాన ఉండి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసే విధంగా ప్రజా సేవ చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్య, మండల కమిటీ సభ్యులకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## అనంతరెడ్డికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/వలిగొండ :** విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంత్ గౌడ్, బొడిగె సుదర్శన్, దేశపాక కృష్ణస్వామి, దంతూరి లక్ష్మయ్య గౌడ్, పి.రాజయ్య, గొలనుకొండ బాలరాజు, దంతూరి గోపి గౌడ్, సాటా వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

## పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై జీవిత బీమా పథకాలను సద్వినియోగం

**ప్రజాపక్షం/కోదాడ (నడిగూడెం):** ప్రజలు పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ జిల్లా మేనేజర్ చింతల బాపూజీ అన్నారు. బుధవారం నడిగూడెం మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆర్థిక అక్షరాస్యత క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జంపాల దేవకమ్మ అనే మహిళ గుండెపోటుతో మృతి చెందింది. ఆమెకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల రూపాయల ఎస్‌బిఐ బ్యాంకు తరుపున చెక్కు రావడం జరిగిందని, ఈ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందించినట్లు తెలిపారు. ప్రజలు బ్యాంకులలో ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో సిఎఫ్‌ఎల్ కోఆర్డినేటర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.




## బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల జోరు



**ప్రజాపక్షం/కోదాడ:** బడిపై నమ్మకంతోనే కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ల జోరు పెరిగిందని, ఉపాధ్యాయుల సమష్టికృషి, విద్యార్థులపై ప్రత్యేక దృష్టి వల్లే ఇప్పటి వరకు కొత్తగా 106 అడ్మిషన్లు చేయడం జరిగిందని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీంషరిఫ్ అన్నారు. బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా శ్రీరంగాపురం, అశోక్‌నగర్, దుర్గాపురం, సాలార్జంగ్‌పేట, రామిరెడ్డి పాలెం, వెంకట్రాంపురం, ఖానాపురం, అజ్మీరతండా గ్రామాల్లోని ఇంటింటికి ఉపాధ్యాయులు వెళ్లి పాఠశాల రిజల్ట్, వసతులు, సౌకర్యాలపై వివరించారు. ఉపాధ్యాయులచే అత్యుత్తమ నాణ్యమైన విద్యబోధన, విద్యార్థుల సత్‌ప్రవర్తన, క్రమశిక్షణపై దృష్టిపెట్టడం, ప్రత్యేక స్టడి అవర్స్ నిర్వహణ వల్ల జిల్లాస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ఈ విద్యా సంవత్సరం ఇప్పటికే 106 అడ్మిషన్లు జరిగివని, ఇక ముందు 100 నుండి 150 అడ్మిషన్లు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ పాఠశాల మొత్తం విద్యార్థుల సంఖ్య 550 నుండి 600 చేరే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## పెన్షనర్ల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర ప్రభుత్వం మార్చిలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో గుట్టు చప్పుడు కాకుండా పెన్షనర్ల చట్ట సవరణ బిల్లును ఆమోదించడం బాధాకరమని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో చట్ట సవరణకు వ్యతిరేకంగా నిరసన తెలిపి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల హక్కులను, ప్రయోజనాలను కాలరాసేలా చట్టాన్ని రూపొందించడం దుర్మార్గమన్నారు. వెంటనే పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకవచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆందోళనలు కేంద్ర ప్రభుత్వానికి తెలిపేలా ఈనెల 23న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించేందుకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, కోదాడ కార్యదర్శి రఘువరప్రసాద్, హనుమారెడ్డి, నర్సయ్య, సత్తయ్య, రుక్ముద్దీన్, సాంబులు, జాన్‌షరిఫ్, చిగురుపాటి వరప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎడమకాల్వ కట్టకు మరమ్మతులు చేపట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కోతకు గురవుతున్న సాగర్ ఎడమకాల్వకట్టకు వెంటనే ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని దొండవారిగూడెం వద్ద కోతకు గురవుతున్న సాగర్ ఎడమకాల్వ కట్టను పరిశీలించి మాట్లాడారు. ఎడమకాల్వకు సీసీ లైనింగ్ చేయకుండా వదిలేయడంతో అనేక చోట్ల కట్ట బలహీనంగా మారి బుంగలు పడే ప్రమాదం లేకపోలేదన్నారు. ఇటీవల ఎడమ కాల్వ మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని చెప్పిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి కాల్వకట్టలకు సీసీ లైనింగ్ చేపట్టాలన్నారు. లేనట్లయితే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, గౌతంరెడ్డి, కృష్ణయ్య, రెమడాల భిక్షం, ఎల్లయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన వారోత్సవాల ర్యాలీ



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం నుండి పూల సెంటర్ మీదుగా పిఎస్ఆర్ సెంటర్ ల మీదుగా వయోవృద్ధులతో బ్రహ్మాండమైన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వయోవృద్ధులు హక్కులు, చట్టాలపై అవగాహనపై స్లోగన్స్ ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. వయోవృద్ధులను వేధించకుండా వారిని మంచిగా చూసుకోవడం, పోషించడం వారి పిల్లల బాధ్యతఅని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కందిబండ నర్సింహారావు ముఖ్య అతిధిగా పాల్గొని వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లాకు వృద్ధాశ్రమం నిర్మాణ దశలో ఉన్నదని త్వరలో దానిని ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషనన్ జిల్లా అధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్, కోశాధికారి బ్రహ్మణపల్లి బ్రహ్మయ్య, శ్రీపాద భాస్కర చారి, కందిబండ సూరయ్య, మిరియాల సుధాకర్, కాకి మల్లారెడ్డి, సరస్వతి భట్ల అన్నపూర్ణమ్మ, శంకరయ్య, ధర్మారెడ్డి, సుజాత, లక్ష్మి, మోహన్‌రావు, సుభాష్, సత్తిరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు అండగా ఉంటాం

**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపాలిటీ పక్కన గల మండపం ఏరియా బడ్డీకొట్లను తొలగించాలంటూ పేద చిరు వ్యాపారులను మున్సిపాలిటి అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బడ్డీకొట్ల దుకాణదారుల సంఘం అధ్యక్షులు ఎస్‌కె నయీం, గౌరవ అధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య లు అన్నారు. బుధవారం మండపం ఏరియాలోని చిరు వ్యాపారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు బడ్డీకొట్లను వేసుకుని మున్సిపాలిటికి పన్నులు కడుతూ ఉపాధి పొందుతున్నారని, గతంలో అనేకమంది స్థలాన్నిఅక్రమించేందుకు ప్రయత్నించిన దురాక్రమణ కాకుండా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. డబ్బాకొట్లను తొలగించి పేదల జీవనం మీద పొట్టకొట్టవద్దన్నారు. మున్సిపాలిటి అధికారులు పేద చిరు వ్యాపారులను వేధించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్ల సుందర్ బాబు, షేక్ దస్తగిరి, రాజు, సైదులు, సింహాచలం, రావుఫ్, సైదులు, మౌలాన, మహ్మద్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/మునగాల:** హమాలీరంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రలోని రైస్‌మిల్లులో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికై జూలై 29న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో 10 కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు పాల్గొంటున్నాయని, ఈ సమ్మెలో హమాలీ కార్మికులు కూడా పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతు మైసయ్యగౌడ్, వేట అంజయ్య, జానయ్య, సాలయ్య, రాంబాబు, నాగయ్య, రవి, శ్రీను, సోమశేఖర్ పాల్గొన్నారు.

## ఎంపిటిసి స్థానాన్ని పెంచండి

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో పరిపాలనా సౌలభ్యం కోసం ఎంపిటిసి స్థానాన్ని పెంచాలని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశం ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడివోకు గ్రామ ప్రముఖులు వినతి పత్రాన్ని అంజేశారు. గ్రామంలో సుమారు 7500పై చిలుకు జనాభా, 4400కు పైగా ఓటర్లు ఉన్నారని కాబట్టి ప్రజలకు పాలన సౌలభ్యం కోసం వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఉందని వారన్నారు. జనాభా, ఓటర్ల ప్రాతిపదికన మరొక ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గ్రామ ప్రముఖులు ఆర్ జానయ్య, ఎస్ నాగరాజు, ఎ లింగారెడ్డి తదితరులున్నారు.





## పేదింటికి ఆసరా కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్

**ప్రజాపక్షం/చందంపేట;** చందంపేట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు బుధవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ భూమి పూజ చేశారు. అనంతరం మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఎంఎల్ఏ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాది అని , మొదటి విడతలో ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని, విడదల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధర్‌బాబు, ఆలంపల్లి నర్సింహా, సర్వయ్య, బధ్యానాయక్, అనంతగిరి, సాధిక్, వెంకటయ్య, గిరి, శ్రీధర్ పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో రోడ్డు మధ్యలో డివైడర్ లేకపోవడంతో వాహనదారులు ఇష్టంవచ్చినట్లు వెళుతుండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఎస్ఐ రోడ్డుకు ఇరువైపుల ఉన్నటువంటి దుకాణ సముదాయాల ముందు మట్టిని జేసిబితో తొలగింపజేసి, రోడ్డును వెడల్పు చేయించి, రోడ్డు మధ్యలో సేఫ్టీ బొలాడ్స్‌డార్క్ ఐ లను ఏర్పాటు చేయించారు. ఇకపై వాహనదారులు ఎవరైన రాంగ్‌రూట్‌లో వెళ్ళినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మండల పంచాయతీ ఆఫీసర్ సుధీర్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/వలిగొండ :** మండలంలోని అరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్ధన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు జినకల దానయ్య, చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీలు బైకానిముత్యాలు, చంద్రయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కల్లెంబాల శంకర్, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, ఆవుల సత్యనారాయణ పాల్గొన్నారు.



# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు...

### చోద్యం చూస్తున్న అధికారులు

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు దక్కకుండా అనర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు రావడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు మొదటి ప్రాధాన్యంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పిన మండలంలో మాత్రం పేదలకు కాకుండా భూ స్వాములకు, ప్రభుత్వ ఉద్యోగులకు, పెద్ద పెద్ద ఇండ్లు ఉన్న సంపన్నులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు రావడం పట్ల మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరికి చెబితే వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని ఎక్కువ మొత్తంలో నాయకుల అనుచరులకు మాత్రమే ఇండ్లు వచ్చాయని ఇండ్లు వచ్చిన వారిలో పేద ప్రజలు మాత్రం కనిపించడం లేదు. నాయకులు చెప్పిన వారికి మాత్రమే ఇండ్లు ఇచ్చి పనులు పూర్తిచేస్తున్నారని అధికారులు వీటన్నింటిని చూసిన చూడనట్లుగా వ్యవహరిస్తూ అసలైన పేద, ఇండ్లు లేని లబ్ధిదారులకు మాత్రం ఇందిరమ్మ ఇండ్లు దక్కడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైన పారదర్శకంగా నిజమైన పేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నిధుల దుర్వినియోగంపై లోకాయుక్త విచారణకు దాఖలైన ఫిర్యాదు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా ఇచ్చిన ప్రభుత్వ నిధులను అవినీతిపరులు దుర్వినియోగం చేసిన ఘటనను మళ్ళీ వెలుగులోకి తీసుకువచ్చిన బిల్డింగ్‌తండా గ్రామానికి చెందిన రమావత్ మోహన్‌కృష్ణ. చెట్లకు నీరు పోసే పనులు జరిగినట్లు తప్పుడు వివరాలు చూపించి, పని జరగకుండానే, మరోకరికి చెందిన కిన్నెర ట్రేడర్స్ అనే ప్రైవేట్ సంస్థకు నిధులు బదిలీ చేయడమైంది. గ్రామ పంచాయతీ తీర్మాణం లేకుండా, ఎటువంటి పబ్లిక్ నోటీస్ లేకుండా, పనిచేయకుండా ఉపాధి హామీ నిబంధనలను పూర్తిగా విస్మరించి, ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సదరు సంస్థ ఖాతాలోకి ఎంపిడివో, కంప్యూటర్ ఆపరేటర్ సహకారంతో బదిలీ చేశారు. ఈ కుంభకోణం విషయం మీద రాష్ట్రపతి కార్యాలయం, కేంద్ర విజిలెన్స్ కమిషన్, పంచాయతీ రాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్, లోకాయుక్త తెలంగాణ కార్యాలయాలకు ఫిర్యాదులు చేసినా ఇప్పటి వరకు ఒక్కరు కూడా చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం ఈ ఫిర్యాదు జులై 30, 2025న లోకాయుక్త కార్యాలయంలో విచారణకు ముందుకెళ్ళింది. రాజకీయ ఒత్తిడితో అధికార యంత్రాంగంమౌనం పాటిస్తుందని, ప్రజా ధనం లూటీకి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## సఖి కేంద్రాన్ని మాధవిలత సందర్శన




**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి కార్యదర్శి వి.మాధవిలత భువనగిరిలోని సఖి కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారిని విచారించి వారికి కావాల్సిన న్యాయ సహాయం అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రం నిర్వహణను తెలుసుకొని అడ్మిన్ వి.వినీలకు తగు సూచనలు చేసారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవ సుప్రీం కోర్టు వారు జారీ చేసిన ఆజ్ఞల ప్రకారం జిల్లాలోని న్యాయ సేవ సంస్థలు గృహ హింస కేసులలోని మహిళా బాధితులకు ఉచిత న్యాయ సహాయం మరియు న్యాయ సలహాలు అందచేయబడుతాయని దీనికై టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా లేదా ప్రత్యక్షంగా న్యాయ సేవ సంస్థల కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపి దీనిపై తగిన ప్రచారం చేస్తున్నామని, సఖి కేంద్రం వారిని కూడా ఇట్టి విషయంపై తగిన ప్రచారాన్ని చేయాల్సిందిగా సఖి కేంద్రం అడ్మిన్ మరియు కార్యాక్రమములో పాల్గొన్న సార్ప్ ఎన్.జి ఒ ఫౌండర్ డా.ప్రమీలను కోరారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో ‘యోగా డే’ నిర్వహించాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ఈనెల 21 నాడు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి తెలుపుతూ ప్రతి సబ్ సెంటర్లో ఆరోగ్య కేంద్రాలలో ఉదయం ఏడున్నర వరకు యోగ డే నిర్వహించాలని సూచించారు. ఇందులో ప్రజలను ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం వహించేటట్టు చూడాలని డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు,ఎమ్ఎల్,హెచ్‌పిలకు, సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం జరిగినది.ఈ సమావేశంలో ప్రస్తుతం ప్రజలకు నీటి ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి తెలియజేస్తూ వాటి నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది. ముఖ్యంగా "స్టాప్ డయేరియా క్యాంపెయిన్" కార్యక్రమం గురించి వివరించడం జరిగినది. ఇందులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు జింక్ మాత్రలు అవసరం ఉన్న వాళ్లు సరిగ్గా వాడేటట్లు అవగాహన పెంచాలని సూచించారు. అదేవిధంగా మాతా శిశు సంరక్షణ సేవలలో భాగంగా ప్రతి గర్భవతిని మూడు నెలల లోపే గుర్తించి వారికి సరియైన సేవలు సూచనలు చేయాలని సూచించారు. సరిగ్గా పని చేయని వారిని తీవ్రంగా మందలించారు. ఈ నెలాఖరులోపు కచ్చితంగా నూటికి నూరు శాతం సేవలు అందించాలని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా కనగల్, పెద్దవోర పీ.ఎచ్.సి.లలో మంచిగా సేవలందించినందుకు వైద్యాధికారులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రవి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి , డాక్టర్ అరుంధతి, డాక్టర్ కృష్ణ కుమారి, డెమో తిరుపతి రావు, డిపిఓ విష్ణు, వైద్యాధికారులు,సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో సి జి మున్నయ్య, హౌసింగ్ ఏఇ ఈశ్వర్, లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేసి కొలతలు చేసి కొలతలు వేసి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ఎరుగండ్లపల్లి గ్రామానికి 39 మంది అర్హులైన లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వమే అందిస్తుందని త్వరగా నిర్మాణం చేసుకున్న వారికి బిల్లులు వెంటనే చెల్లిస్తారని తెలిపారు. మాజీ సర్పంచ్ కే అశోక్ రెడ్డి, మాడెం వెంకటయ్య, నరేందర్ రెడ్డి, జమ్ముల వెంకటేష్, ముత్యాలు, అంజయ్య, దర్శన్, జంగయ్య, మారయ్య పాల్గొన్నారు.

## పంట రుణాలు సకాలంలో చెల్లించి, రెన్యూవల్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులు తీసుకున్న పంట రుణాలు వడ్డీతో సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేయించుకోవాలని జిల్లా సహకార సంఘం బ్యాంకు మేనేజర్ శిరీష తెలిపారు. తుర్కపల్లి మండలంలోని అన్నిగ్రామాల్లో తీసుకున్న రుణాలు వడ్డీ సకాలంలో చెల్లిస్తేనే కేంద్ర ప్రభుత్వం 3 శాతం వడ్డీ రాయితీ ఇస్తుందని, లేకపోతే వడ్డీ రాయితీ వర్తించదని తెలిపారు. రెన్యూవల్ చేసుకోని యెడల వడ్డీ రేటు 7 శాతం నుండి 13.75 శాతంగా పెరుగుతుందని, సిబిల్ స్కోర్ డిఫాల్ట్‌గా నమోదు అయ్యి, భవిష్యత్‌లో ఎలాంటి రుణాలు, ప్రభుత్వ స్కీములు పొందలేరని అన్నారు. రెన్యూవల్ చేసుకొని రైతులకు బ్యాంకు సంఘం నుంచి లీగల్ నోటీసులు వస్తాయని అన్నారు. స్థానిక తుర్కపల్లి సహకార బ్యాంకు సిబ్బంది రమేష్, జనార్ధన్‌లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుకోవాలని రైతులకు సూచించారు.

## వేగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని ఆర్‌బి నగర్‌లొ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కార్యక్రమంని ముఖ్య అతిగా పీసీసీ డెలిగేట్ తాంగేళ్లపల్లి రవి కుమార్ పాల్గున్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం వల్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత 10 ఏండ్లుగా ఒక్క ఇల్లు కూడ ఇవ్వని ప్రభుత్వం బిఆర్‌ఎస్ అని తెలిపారు. ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలొ వార్డు కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్, డాకూరి ప్రకాష్, గుండు రాజేశ్వారి, వినోద్ తదితరులు పాల్గున్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని అంగన్వాడీ త్రీ సెంటర్లో అంగన్వాడీ సిబ్బంది చిన్నారులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ యాదమ్మ మాట్లాడుతూ మూడు సంవత్సరముల పై బడిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని అన్నారు. ఆట పాటలతో విద్యార్థులకు చదువు నేర్పిస్తూ ఎగ్ బిర్యాని పౌష్టికాహారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమమునకు గర్భిణీలు ,బాలింతలు, పెద్దలు ,సూపర్వైజర్ యాదమ్మ ,అంగన్వాడీ టీచర్లు రమణ ,కళావతి ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ సిద్ధం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, కాంగ్రెస్‌కు చరమగీత పాడేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదిక కానున్నాయని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. బుధవారం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు కావాలని మొదటి నుంచి బిఆర్ఎస్ కోరుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా బిసిలకు ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఎన్నికల్లో బిసిలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని, రాజ్యాంగ పరంగా కాకుండా పార్టీ పరంగా బిసిలకు రిజర్వేషన్లు ఇస్తామనే తప్పుడు మాటలు మానుకోవాలని అన్నారు గతంలో జరిగిన కుల గణనలో కూడా బిసిల జానాభాను తగ్గించి 56 శాతంగా చూపించి బిసిలకు అన్యాయం చేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు బిసిలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాళేశ్వరం విషయానికి వస్తే కెసిఆర్, కెటిఆర్, హరిష్‌రావు, ఈటెల రాజేందర్‌ల వివరణలను తీసుకున్న గోష్ కమిటి రాష్ట్ర ప్రభుత్వాన్ని మీనట్స్ ఇవ్వాలని అడగ్గా నేటి వరకు ఇవ్వకుండా దాట వేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మంత్రివర్గ ఆమోదంతో ప్రణాళిక బద్ధంగా ఇంజనీర్ల సూచన మేరకు కట్టడం జరిగిందని కెసిఆర్‌పై, బిఆర్ఎస్ పార్టీపై కోపంతో కూలిన పిల్లర్‌ను వంకగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును మూలకు పెట్టిందన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై 16 మాసాల్లో 15 కేసులు పెట్టి ప్రజలను, రైతులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పుట్ట కిషోర్, నెమ్మాది బిక్షం, జిడిబిక్షం, మడిపల్లి విక్రమ్ పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెడతా

### పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మేడిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచడం తన లక్ష్యమని ఆయన అన్నారు. మేడిపల్లి గ్రామ మహిళలు వారి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా రోడ్డు పనులు పూర్తికాగానే బస్సు సౌకర్యం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, మండల అధ్యక్షుడు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాముల నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత, మాజీ ఎంపీటీసిలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీటీసీని పరామర్శ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి మాజీ ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్ ను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తుర్కపల్లిలోని తన ఆఫీస్‌లో పరామర్శించారు. ఇటీవల ప్రమాదం జరిగి, కాలుకు శస్త్రచికిత్స చేయించుకొని కోలుకుంటున్న మాజీ ఎంపీటీసీ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహాన్ని సద్వినియోగం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే విశ్వబ్రాహ్మణ (బాలురు) విద్యార్థులు నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో గల విశ్వబ్రాహ్మ ణ విధ్యార్థి వసతిగృహము లో ఉండి చదువుకోవచ్చని వసతి గృహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కూరెళ్ళ రమణాచారి, ప్రధాన కార్యదర్శి కాసోజు శంకరాచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలు చదివే విశ్వబ్రాహ్మణ విద్యార్థులు అన్ని వసతులతో ఆధునికరించిన విశ్వబ్రాహ్మణ వసతి గృహాలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సొల్లేటి కొండయ్య చారి, ఉపాధ్యక్షులు రథం వెంకటరత్న చారి, విశ్వనాధుల రవి ఉన్నారు.

## అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలన



**ప్రజాపక్షం/మర్రిగూడ:** కనగల్ టు మాల్ ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణలో భాగంగా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో రోడ్డు విస్తరణలో కోల్పోతున్న ఇండ్లను ,బంగారుగడ్డ గ్రామ పరిధిలో డ్రైనేజీ నిర్మాణంతో కలుపుకొని 66 ఫీట్ల వెడల్పుతో రోడ్డును అభివృద్ధి చేస్తున్న సందర్భంగా రోడ్డు వెడల్పులో పూర్తిగా ఎన్ని గృహాలు పోతున్నాయి, పాక్షికంగా ఎన్ని గృహాలకు ఇబ్బంది అవుతుందని బంగారుగడ్డ గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తిరిగి పరిశీలించారు. అంతకు ముందు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే గారిని కలిసిన బంగారుగడ్డ రోడ్డు వెడల్పులో గృహాలు కోల్పోతున్న బాధితులు సమస్యలు విని స్వయంగా వచ్చి పరిశీలిస్తానని వెంటనే బయలుదేరి వచ్చి బంగారుగడ్డలో ఇండ్లను పరిశీలించారు.పేదోళ్లకి అన్యాయం చేసి అభివృద్ధి చేయం, పేదోళ్లకు న్యాయం చేసుకుంటూనే అభివృద్ధి చేస్తాం అన్నారు. రోడ్డు విస్తరణలో గృహాలు కోల్పోతున్న బంగారిగడ్డ గ్రామానికి చెందిన బాధితులు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వినపించారు.

## సాగర్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ

ప్రజాపక్షం/నందికొండ:నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో పెద్దవూర మండల పరిధిలో బుధవారం11 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పై అమృత్ కాల వికసిత భారత్ సంకల్ప సభను భారతీయ జనతా పార్టీ నందికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రబోయిన రాజుఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు కొమ్ము రామదాసు, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గణేష్ తంగారాజు లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాతూ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను,అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు జయమ్మ,కే ఎన్ సుమ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి రమణ పట్టణ ప్రధాన కార్యదర్శి బొమ్మిరెడ్డి పద్మా రెడ్డి, పట్టణ కార్యదర్శులు విక్రమ్,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లపై అవకతవకలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఇందిరమ్మ ఇండ్లపై అవకతవకలు జరుగుతున్నాయని, నిజమైన నిరుపేదలకు లబ్దిచెందడం లేదని భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడలు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ద్వారా వాటా ఎంత వస్తుందో లబ్దిదారులకు తెలియ జేయాలని కోరారు. ప్రధాన మంత్రి ఫోటో మంజూరి ప్రతాలపై ఉండాలని, అదే విధంగా రైతు ఋణమాఫీ నాలుగు విడతలుగా 2 లక్షల ఋణమాఫి చేసినమని ప్రభుత్వము చెప్పుచున్నది. మన జిల్లాలో 50 వేల ఋణం తీసుకున్న వారికి కూడా ఋణమాఫి చాలా మంది రైతులకు కాలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, బిజెపి నాయకులు మెంబర్, వంగేటి విజయ్ భాస్కర్ రెడ్డి, ఏలే చంద్ర శేఖర్, పన్నల చంద్ర శేఖర్, వైజయంతి, ఉమ శంకర్ రావు,పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం పాల్గొన్నారు.

## తెలుగు డాక్యుమెంటరీ ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/దేవరకొండ;** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ లైఫ్ ఇన్ ఏ సెంచరీ ఏఐ డాక్యుమెంటరీ ఫిల్మ్ ను దేవరకొండ 100 సంవత్సరాల ఫోటోలను ఉపయోగించి ఏఐ సాంకేతికతతో యూనుస్ ఫర్హాన్ దర్శకత్వంలో రూపొందించిన మొట్టమొదటి తెలుగు డాక్యుమెంటరీ ఫిల్మ్ పోస్టర్‌ను స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సినియర్ అసిస్టెంట్ రాకేష్, వార్డు ఆఫీసర్స్, సత్తార్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద ఆహార ఉత్పత్తులపై డ్రైవ్‌లు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** హైదరాబాద్ రోడ్ నుండి బైపాస్ వరకు ఉన్న 13 ఆహార వ్యాపార స్థావరాలపై టీ పొడి, పాల నాణ్యత ప్రమాణాలను నిర్ధారణ పరీక్షల కు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, టీ స్టాల్స్, కాఫీ షాపులు వంటి ఆహార విక్రయ కేంద్రాల్లో నమూనాలు సేకరించబడ్డాయి. డ్రైవ్‌లో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఉపయోగించి తక్షణ పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి మాట్లాడుతూ ఆహార పరిరక్షణ ప్రమాణాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆరోగ్యానికి హానికలిగించే ప్రమాదం ఉన్నదని అధికారులు హెచ్చరించారు. దీర్ఘకాలిక వినియోగం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీయవచ్చని ప్రజలకు వివరించారు.పాలను మిల్కోస్కాన్ పరికరంతో పరీక్షించగా, కొన్ని నమూనాలు సబ్‌స్టాండర్డ్‌గా (నాణ్యత ప్రమాణాలకు లోపంగా) ఉన్నట్లు తేలింది. వాటినీ వెంటనే వినియోగం నుండి తొలగించి ధ్వంసం చేయించడంతో పాటు, బాధ్యులకు సూచనలు మరియు నోటీసులు అందించబడ్డాయి.జిల్లా ఆహార పరిరక్షణ విభాగం, కల్తీ ఆహార పదార్థాలు ప్రజారోగ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉండటంతో, వ్యాపారులు నిబంధనలు పాటించాలని అవగాహనా కల్పించారు. ప్రజలు కూడా అనుమానాస్పదమైన ఆహార ఉత్పత్తులపై జిల్లా ఆహార పరిరక్షణ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆహార పరిరక్షణను బలోపేతం చేయడం కోసం జిల్లాలో ఈ తరహా డ్రైవ్‌లు కొనసాగుతాయని తెలిపారు.తనిఖీలో ల్యాబ్ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, శాంపుల్ అసిస్టెంట్ రమేష్ ,ఏ. మహేశ్ ఉన్నారు.



# జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జంతువుల పై క్రూరత్వ నివారణ జిల్లా స్థాయి జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జంతు సంరక్షణకు జంతు హింస నివారణ కమిటీ ద్వారా సొసైటీలను ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలలోని స్లాటర్ హౌస్ లను నిరంతరం తనిఖీ చేయాలని, ముఖ్యంగా జంతువుల రవాణా సమయంలో అనుమతి ఉందో లేదో తనిఖీచేయాలని, జంతువులకు హాని కలిగించే విధంగా ఎవరు ప్రవర్తించకూడదని ,ఒకవేళ ఎవరైనా ప్రవర్తిస్తే రాజ్యాంగ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల సంతతిని తగ్గించేందుకు ఆడ కుక్కలకు టీకాలు వేయాలని, జంతువులకు కావాల్సిన ఆహారం ,మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ,గోశాల నిర్వాహకులు జంతువుల సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని, పక్షులకు తాగునీటిని ఏర్పాటు చేయాలని, వాటి ఆవాసాలైన వృక్షాలను ఎట్టి పరిస్థితులలో నరకవద్దని, అలాగే పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు ఇప్పించాలని, వీధి కుక్కలను చంపకూడదని ,ఇతర ప్రాంతాలకు తరలించాలని, జంతు హింస చట్టరీత్యా నేరమని చెప్పారు.అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్ ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ జంతు సంరక్షణకై తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు.



## జ్యోతిని విధుల్లోకి తీసుకోవాలని నిరసన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపాలిటి పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికురాలు రామాంజి జ్యోతిని విధుల్లోకి తీసుకోవాలని బాధితురాలితో కలిసి ఎంసీపీయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా సహాయ కార్యదర్శి భరత్ మున్సిపల్ కార్యాలయం బుధవారం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య మాట్లాడుతూ యాద్గార్‌పల్లి గ్రామంలో భూపంచాయతీకి కార్మికురాలికి ఏం సంబంధమని ప్రశ్నించారు. ఎస్సీలను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. విధులకు రావొద్దని జ్యోతిని వేదిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జ్యోతిని విధుల్లోకి తీసుకోని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, వస్కుల భరత్, కిరణ్‌లు ఉన్నారు.

## జిల్లాలో రూ. 101.81 కోట్లు ఖాతాల్లో జమ

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి:** వ్యవసయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన జోగులాంబ జిల్లాలోని చన్ని, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తము 198 రెవెన్యూ గ్రామాలను కలుపుకొని మొత్త రైతులు 1,83,830 రైతులు ఉన్నారని తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా బుధవారం సాయంత్రం వరకు జిల్లాలోని 13 మండలాలకు చెందిన రైతులకు మూడు ఎకరాల వరకు ఒక లక్ష 16 వేల 676 మంది రైతులకు గాను 101 కోట్ల 81 లక్షల రూపాయలే రైతుల ఖాతాలో జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జయ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజు దోపిడిని అరికట్టాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌లు మాట్లాడుతూ ప్రతి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. తమ పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాం, నోట్ బుక్స్ కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. అడ్మీషన్ ఫీజును ఒక్కో విద్యార్థి నుంచి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తున్నారని, ఎగ్జామ్ ఫీజు వంటి అనేక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని అన్నారు. నర్సరీ విద్యార్థికి రూ.50వేలను, పదవ తరగతి విద్యార్థికి లక్షల ఫీజులను నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజు దోపిడిని అరికట్టాలని కోరారు. తాళ్లపల్లి సురేష్, పరంగి సురేష్, లావూరి రవీందర్‌నాయక్, గాదగోని మహేష్ గౌడ్, రాజు, నరేష్, సైదానాయక్ ఉన్నారు.

## వందశాతం పాఠ్య పుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు వందశాతం పాఠ్య పుస్తకాలను పంపిణి చేశామని ఎంఈవో బాలునాయక్ అన్నారు. బుధవారం పుస్తకాల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని అన్ని జడ్పీహైస్కూల్, మండల పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 52వేల పుస్తకాలను పంపిణి చేశామన్నారు. యూనిఫాం పంపిణి 90శాతం పూర్తయిందన్నారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

## చంద్రన్న కుటుంబ సభ్యులను పరామర్శ

**ప్రజాపక్షం/దేవరకొండ;** కార్మిక నాయకుడు, స్వర్గీయ హన్మంత్ చంద్రన్న సతీమణి హన్మంత్ పెద్దమ్మ సోమవారం మరణించిన వార్త తెలుసుకొని బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి తొలి మాజీ డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్ చంద్రన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చంద్రన్న కుమారులైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్రగౌడ్, మనువడు సాయిచంద్రగౌడ్‌లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట నూక మల్లేష్‌యాదవ్, గెల్వయ్య తదితరులు ఉన్నారు.

## హన్మంతు పెద్దమ్మ కుటుంబాకి పరామర్శ

**ప్రజాపక్షం/దేవరకొండ;** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్‌గౌడ్ తల్లి హన్మంత్ పెద్దమ్మ మరణించిన విషయం తెలుసుకొని బుధవారం ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పట్టణంలోని హన్మంతు వెంకటేష్‌గౌడ్ నివాసానికి వెళ్ళి హన్మంతు పెద్దమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** మే నెలలో పడిన అకాల వర్షాలకు పొలాలు తడవడంతో బోర్లు బావుల దగ్గర భూములు ఉన్న రైతులు విత్తనాలు విత్తుకుని ఖరీఫ్ సాగుకు సర్వం సిద్దమైంది. అలంపూరు నియోజకవర్గంలోని రైతులు పత్తి మొక్కజొన్న పంటల వైపు ఆసక్తి చూపుతున్నారు. జూన్ మొదటి వారంలో పెద్దగా వర్షాలు పడకపోవడంతో రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. రైతులు తమ పొలాల్లో విత్తనాలు విత్తుకునేందుకు ఎరువులు విత్తనాలు సాగు సర్వం చేసుకుని ఉన్నారు. ద్రోని ప్రభావంతో ఆడపాదడపా పడిన వర్షాలకె రైతుల విత్తుకుని విత్తనాలు మొలకెత్తకా పోవడంతో మళ్లీ రైతులు రెండోసారి వేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈమధ్య కాలంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు విత్తనాలు విత్తుకోదని జోగులాంబ గద్వాల విత్తనాలు విత్తుకోదని జోగులాంబ గద్వాల జిల్లాలోని మల్దకల్ మండలంలోని రైతులకు సూచించారు. సాగు అదునైప్పుడే విత్తు కోవలసి ఉందని వ్యవసాయశాఖ అధికారులు తేల్చి చెప్పారు. నిరక్షరాసులైన రైతులు నష్టపోయారు. నియోజకవర్గంలోని రైతులు ఉల్లిగడ్డ మిరప మొక్కజొన్న వాణిజ్య పంటలు పైనే ఆసక్తి చూపుతున్నారు. జూన్ నెల చివరి వారంలో వర్షాలు కురిస్తే రైతులు ఖరీఫ్ సాగు మొదలవుతుందని ఆసక్తితో ఉన్నారు. ఏది ఏమైనా రైతుల తొందరపాటు వలన రెండోసారి వెతుక్కునే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎండాకాలంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడంలో అధికారులు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు ఉన్నాయి. రైతు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అల్లంపూరు మండల పరిధిలోని కోనేరు మొదటి పడిన వర్షానికి పత్తి విత్తుకున్నట్లు బోరు ఉందని మొలకెత్తకపోనీళ్లు కట్టినట్లు వారు తెలిపారు. ఇటు వంటి సాగునీరు లేని రైతులు విత్తుకుంటే నష్టపోవాల్సి వస్తుందని అయినప్పుడే విత్తుకోవాలని తెలిపారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులను బుధవారం నల్లగొండ స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా, మరొకరికి ఒక రోజు జైలు శిక్ష రూ రెండు వెయ్యిల రూపాయలు జరిమానా విధించడంతో పాటు మరో ఇద్దరికి పది వెయ్యిల రూపాయలు జరిమానా విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ రూల్స్ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎస్పీ ట్రాఫిక్ సీఐ జి.మహాలక్ష్మయ్యను సిబ్బందిని అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసింది






**-మధిర బస్టాండ్ శంకుస్థాపన సభలో భట్టి**
**-రూ.10కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**



**ప్రజాపక్షం/మధిర :** ఊరికో బస్సు.. ఇంటికో దీపం పేరిట నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కాలం నుంచి రాష్ట్రంలో అభివృద్ధి బాటలు వేశామని డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రం మధిరలో రూ.10కోట్లతో నిర్మించనున్న బస్టాండ్ నిర్మాణ పనులకు రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 10 కొత్త బస్సులను వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో భట్టి మాట్లాడుతూ ఊరికో బస్సు నినాదంతో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, కరెంట్ లేని ఇల్లు ఉండదని ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మలనేది కాంగ్రెస్ ప్రభుత్వాల సిద్ధాంతం అన్నారు. నేటి వరకు ఈ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. గత పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న వారు ఆర్టిసిని నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ తక్కువ ధరతో సామాన్యునికి రవాణా సౌకర్యం కల్పించే ఎర్రబస్సును ఆర్టిసిని నిలదొక్కుకునేలా ప్రజా



ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నిజంగా ప్రజ ల పట్ల నిబద్ధత, ఆలోచన ఉన్నవారే ఈ తరహా ఆలోచన చేస్తారు అని, ఆర్టిసిని లాభాల బాట పట్టించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని డిప్యూటి సిఎం అభినందించారు. ఏమైపోతుందో అనుకున్న ఆర్టిసిని ప్రజా ప్రభుత్వం లాభాల బాట పట్టించిందని, జనాభాలో సగభాగమైన మహిళలను గౌరవించుకునేందుకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పట ఇవరకు రాష్ట్రంలో మహిళలకు రూ.186కోట్ల జీరో టిక్కెట్లు జారీ చేయగా రూ.6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టిసికి చెల్లించాల్సి ఉండ గా ఇందులో ఇప్పటికే రూ.6,210కోట్లు ఆర్టిసికి చెల్లించాం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు, బస్టాండ్లు, ఆధునీకరణ జరగు తున్నాయని తెలిపారు. మధిర బస్టాండ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి నూతన బస్టాండ్ ఏర్పాటుకు రూ.10కోట్లు మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకు స్థాపన చేయటం జరిగిందని తెలిపారు. అత్యాధునిక వసతులతో నాణ్యతతో మధిర బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి కావాలని డిప్యూటీ సిఎం అన్నారు. ఆర్టిసి డిపో డ్రైనేజిని మధిర అండర్ డ్రైనేజిని అనుసంధానం చేయాలని అధికా రులను ఆదేశించారు. బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచామని, రాబోయే రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల నుంచి లింకేజి ఇప్పించి బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టిసికి లీజుకు ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని భట్టి తెలిపారు. ఆర్టిసి సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకుని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ఖమ్మం సిపి సునీల్‌దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరారవు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, అధి కారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# నిబంధనల ప్రకారం గురుకులాల నిర్వహణ




**-నూతన బస్ రూట్లకు ప్రతిపాదనలు**
**-గురుకులాల్లో సీట్లను పూర్తి స్థాయిలో నింపాలి**
**-గురుకులాలను ఉన్నతాధికారులు తనిఖీ చేయాలి**
**-వివిధ పథకాలపై మంత్రి పొన్నంతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వం నిర్దేశించిన నిబంధల ప్రకారం పక్కాగా గురుకులాలను నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. బుధవారం మల్లు భట్టివిక్రమార్క రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, జితేష్ వి పాటిల్, సిపి సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా స్థాయి అధికారులతో వివిధ పథకాలపై సమీక్షించారు. గురుకులాల నిర్వహణ, స్టడీ సర్కిల్ పనితీరు, గ్రామీణాభివృద్ధి పనితీరు, రవాణా శాఖ, విద్యుత్ శాఖ పనితీరు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పురోగతిపై సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు ప్రారంభం నాటికి పిల్లలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని దీనికి అవసరమైన నిధులు ముందుగానే విడుదల చేయడం జరిగిందన్నారు. సరైన వసతులు లేని గురుకుల భవనాలను అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయ భవనాలకు మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలల్లో పిల్లలకు దోమలు కుట్టి ఇబ్బందులు పడడానికి వీలే లేదని పూర్తి స్థాయిలో మెష్ జాలీలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్‌లో అవసరమైన మరమ్మతు పనులు చేపట్టాలని, 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు. కామన్ డైట్ ప్రోగ్రాంకు సంబంధించి షెడ్యూల్ తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, స్థానిక ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతినిధులు గురుకులాలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలన్నారు. గురుకుల పరిసరాల్లో పండ్ల మొక్కలను పెంచాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిధిలో కోటి మొక్కలు నాటాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు అందించడంతో పాటు సౌకర్యవంతంగా ఉండేలా తగు చర్యలు చేపట్టామన్నారు. డిమాండ్ ఉన్న రూట్లలో అదనపు బస్సులు నడపాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన బస్ రూట్లను గుర్తించి ప్రతిపాదనలు అందించాలన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో గురుకులాల్లో చేపట్టిన చర్యలు, గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ, వన మహోత్సవ కార్యక్రమంలో తాటి, ఈత, ఖర్జురం మొక్కల పెంపకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటిని సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకులాల్లో మంజూరైన సీట్లను పూర్తి స్థాయిలో నింపాలన్నారు. గ్రామీణ యువతకు ఖమ్మంజిల్లా హెడ్ క్వార్టర్‌లో బిసి స్టడీ సర్కిల్ నందు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించేలా చూడాలన్నారు. ప్రస్తుత సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో 81వేల ఈత మొక్కలను నాటేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. గీత కార్మిక సొసైటీలను వీటిలో భాగస్వామ్యం చేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన తర్వాత నూతన బస్సు సర్వీసుల కోసం డిమాండ్ వస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని విత్తనాలను పట్టుకున్న అధికారులు

**-ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు**



**ప్రజాపక్షం/చంద్రుగొండ :** అనుమతి లేని విత్తనాలను గ్రామాల్లో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17న బెండాలపాడు గ్రామంలో ఐదుగురు వ్యక్తులు సుజాతనగర్‌కు చెందిన భూక్య శివనాగ్, సాయి దుర్గ ప్రసాద్, యోగినాథ్, బెండాలపాడు గ్రామానికి చెందిన కానం అన్వేషన్, వీరభద్రంలు అనుమతి లేకుండా పత్తి, మిరప విత్తనాలను విక్రయిస్తుండగా వ్యవసాయ అధికారుల సమక్షంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులతో పాటు, 105 పత్తి విత్తనాల ప్యాకెట్లు, 1025 మిరప విత్తనాల ప్యాకెట్లను పట్టుకున్నారు. వీటి విలువ రూ 12.75లక్షల వరకు ఉంటుందన్నారు. సుజాతనగర్‌లో విక్రయించాల్సిన విత్తనాలను చంద్రుగొండ మండలంలో విక్రయించటంపై ఏఓ వినయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టామన్నారు. విత్తనాలను సైతం టెస్టింగ్‌కు పంపించడం జరుగుతుందని, నకిలీవని తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ, అనుమతిలేని విత్తనాలు విక్రయిస్తే వారి వివరాలను పోలీసులకు తెలియజేయాలన్నారు. త్వరలో పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్‌గా ఏర్పడి విత్తనాల విక్రయ దుకాణాల్ని తనిఖీ చేస్తామన్నారు.